క్లుప్తంగా

తాత్కాలిక బాలాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ



విగ్రహాలను ప్రతిష్ఠించిన అనంతరం పూజలు చేస్తున్న భక్తులు

రుద్రవరం: మండల పరిధిలోని కొండమాయ పలె పంచాయతీ వెలగలపల్లె పొలిమేరలో వెలసిన వాసాపురం వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద తాత్కాలిక బాలాలయంలో బుధవారం ఆలయ నిర్వాహకులు విగ్రహ ప్రతిష్ఠ గావించారు. ఆలయ నిర్వాహకులు మధుసూదరెడ్డి, రంగనాయకులు, నరసింహులు తదితరులు దాతల నుంచి వారాళాలు సేకరించి నూతన బాలాలయ నిర్మించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగానే బుధవారం రేకుల షెడ్డులో ఉన్న పురాతన లక్ష్మీ, గోదా సమేత వేంకటేశ్వర స్వామి విగ్రహాలను తాత్కాలికంగా నిర్మించిన చిన్న బాలాలయంలో అర్చకుల వేద మంత్రోచ్ఛరణలతో ప్రతిష్ఠించి పూజలు చేశారు.

సీసీ రోడ్లకు రూ.60లక్షలు మంజూరు

రుద్రవరం: మండలంలోని పలు గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఉపాధి నిధుల్లో నుంచి రూ.60 లక్షలు మంజూరు చేసినట్లు పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి తెలిపారు. ఎర్రగుడిదిన్నెలో బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు గ్రామాల్లో సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. సమస్యను ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సీఎం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారు. మేజర్ పంచాయతీ అయిన రుద్రవరానికి రూ.15లక్షలు, ఆలమూరుకు రూ. 10లక్షలు, కోటకొండ కొత్తూరుకు రూ.5లక్షలు, ముత్తలూరుకు రూ.5లక్షలు, నల్లవాగుపల్లెకు రూ.5లక్షలు, పేరూరు రూ.3లక్షలు, బి.నాగిరెడ్డిపల్లెకు రూ.2లక్షలు, చిలులూరు రూ.5లక్షలు, మందలూరు రూ.5లక్షలు, చందలూరు రూ.5లక్షల చొప్పున నిధులు మంజూరు అయ్యాయన్నారు. త్వరలో వాటికి సంబంధించిన పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.


బజాజ్ పల్సర్ నూతన మోడల్ విడుదల



నూతన వాహనాన్ని విడుదల చేస్తున్న షోరూం అధినేత చింతా సుదర్శన్ రెడ్డి

నంద్యాల(వ్యవసాయం): నంది బజాజ్ నంద్యాల బజాజ్ షోరూంలో బుధవారం బజాజ్ పల్సర్ ఎన్150 సీసీ వాహనాన్ని బ్రాంచ్ చీఫ్ మేనేజర్ నవీన్ విడుదల చేశారు. నంది బజాజ్ అధినేత చింతా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఈ వాహనం శక్తి వంతమైన, ఉత్సాహవంతమైన క్యారెక్టర్ లైన్స్, టైటర్ ప్రోపోర్షన్స్, ఆధునిక ఏరో డైనమిజం కలిగి ఉన్నదన్నారు. నో షాక్ సస్పెన్షన్‌తో ఈ బైక్ మూడు అద్భుతమైన రంగులలో లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం ఎక్కువ ధరకు విక్రయిస్తే చర్యలు



మద్యం దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా స్క్వాడ్ అధికారులు

చాగలమర్రి: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మద్యం బాటిళ్లను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్క్వాడ్ ఎస్ఐ నారాయణ అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలో, చాగలమర్రి గ్రామంలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మద్యం దుకాణంలోని అమ్మకం, కొనుగోలు తదితర రిజిస్టర్లను, మద్యం నిల్వలను పరిశీలించారు. మద్యం కొనుగోలుకు దుకాణం వద్దకు వచ్చిన వ్యక్తులతో వారు కొంటున్న ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సెబ్ హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, కానిస్టేబుల్ ఆయ్యప్ప, కమాల్ తదితరులు ఉన్నారు.

గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరసన

నంద్యాల(వ్యవసాయం): ఆల్ ఇండియా గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవ ఉద్యోగులు కలిసి బుధవారం ఆర్ఎస్ రోడ్డులోని పోస్టాఫీస్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా నంద్యాల డివిజన్‌లోని నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, నందికొట్కూరు గ్రామీణ తపాల ఉద్యోగులు పాల్గొన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి మ[ు]రెడ్డి, డివిజన్ కార్యదర్శి జమాల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నంద్యాల(అర్బన్): విద్యుత్ ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా గురువారం మెడికల్ కళాశాల, నూనెపల్లె ఫ్లైఓవర్, వాసవి హాస్టల్, సాయి ఈశ్వర్‌నగర్, న్యూభగత్‌సింగ్ కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ రూరల్ ఏఈ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలన్నారు.

గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా

- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి
- పసురుపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభం





పసురుపాడులో కంటి అద్దాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవి, అయ్యలూరులో వైద్యుతో మాట్లాడుతున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ

గోస్పాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమనికి శ్రీకారం చుట్టారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి అన్నారు. మండలంలోని పసురుపాడు గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో ఎక్కడాలేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య అధికారులు, సిబ్బంది, గ్రామాల్లోని ఇంటింటికీ వచ్చి ఆరోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి , వారికి మెరుగైన వైద్య సేవలు ఉచితంగా గ్రామాల్లోనే అందేలా ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆర్థర్ సైమన్, సర్పంచ్ లలితమ్మ, ఎంపీటీసీ ఆళ్లగడ్డ భక్తవత్సలరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం ప్రసాదయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో అందరికీ వైద్యం

నంద్యాల(అర్బన్): జగనన్న ఆరోగ్య సురక్షలో పేదలందరికీ నాణ్యమైన వైద్యం ఇంటి ముంగిటకే అందుతుందని డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ అన్నారు. మండలంలోని అయ్యలూరు గ్రామంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సందర్శించారు. వైద్య శిబిరంలో అందుతున్న సేవలను వైద్యులు, వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో 392మందికి వైద్య పరీక్షలు, 149 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీఓ సుగుణశ్రీ, డాక్టర్లు అస్రఫ్ వలి, ఉదయసంధ్య, ముఖేష్, సుధాప్రియ తదితరులు పాల్గొన్నారు.

● అందరికీ వైద్యం..అదే జగనన్న లక్ష్యం

రుద్రవరం: పేదలందరు ఆరోగ్య వంతంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పుట్టాలమ్మ క్షేత్రం చైర్మెన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గంధం రాఘవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎర్రగుడిదిన్నెలో ఎంపీడీఓ మధుసూదనరెడ్డి, తహసీల్దారు రవీంద్ర ప్రసాదు ఆధ్వర్యంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ గోపిరెడ్డి పుల్లారెడ్డి, నాయకులు క్రిష్టారెడ్డి, పుల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● శిబిరాన్ని పరిశీలించిన డీఎంఅండ్‌హెచ్ఓ..

పసురుపాడులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ వైద్య విభాగ అధికార ప్రతినిధి మహమ్మద్ రఫి పరిశీలించారు. శిబిరం ద్వారా డాక్టర్లు గోవర్ధన్‌రెడ్డి, గోపాల్, ప్రియదర్శిని, ప్రశాంత్ కుమార్, మురళీ మోహన్ 404 మందికి వైద్య సేవలు అందించారు. 22 మందిని ఆరోగ్య శ్రీ ద్వారా ఇతర ప్రాంతాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్స అందించేందుకు రెఫర్ చేశారన్నారు.

ప్రాజారోగ్యానికి ప్రాధాన్యం

ఆళ్లగడ్డ : నియోజకవకవర్గంలోని మిట్టపల్లె, బోడెమ్మనూరు, మద్దూరు, ఎర్రగుడిన్నె గ్రామాల్లో బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలకు అనూహ్య స్పందన వచ్చింది. శిబిరాల్లో వైద్య పరీక్షలు నిర్వహించి మొత్తం 34 మందిని ఆరోగ్యశ్రీ రెఫల్ కింద జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగింది. క్యాప్‌లో 162 రకాల మందులు, 18 సర్జికల్ పరికరాలు, 14 రకాల ఎమెర్జెన్సీ కిట్లు అందుబాటులో ఉంచారు.

కొనసాగుతున్న వైద్య శిబిరాలు

చాగలమర్రి: జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరం మండలంలో 2వ రోజు మద్దూరు గ్రామంలో కొనసాగింది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్థానిక ప్రభుత్వ వైద్యులు డా.ఇమ్రాన్, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఏపీపీ వీరభద్రుడు, జేసీఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్.బాబులాల్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో మద్దూరు, బ్రాహ్మణపల్లె గ్రామాల ప్రజలు 470 మందికి వైద్యసేవలు అందించారు. 15 మందికి మెరుగైన చికిత్సల కోసం నంద్యాల, కర్నూలు, ఇతర ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ వైద్యశాలలకు రెఫర్ చేశారు. 10మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. సింగల్‌విండో అధ్యక్షుడు దస్తగిరి, బ్రాహ్మణపల్లె సర్పంచ్ మహేశ్వరీ, ఎంపీటీసీ బేబిరాణి, నాయకుడు మల్లారెడ్డి, తహసీల్దార్ సుభద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. వైద్య శిబిరాన్ని తాలూకా టాస్క్‌ఫోర్స్ అధికారులు ఇరిగేషన్ ఎస్ఈఈ రమణయ్య, డీఎల్‌డీఓ జనార్దన రావు తనిఖీ చేశారు.

వైద్య శిబిరం విజయవంతం

ఉయ్యాలవాడ : బోడెమ్మనూరులో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతంమైంది. 235 మందికి శిబిరంలో ఆర్థోపెడిక్ వైద్యులు ప్రవీణ్‌చౌదరి, జనరల్ సర్జన్ ఎండి శ్రీకాంత్‌రెడ్డి, వైద్యాధికారులు ప్రియాంక, అశోక్‌లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మకు శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఎంపీపీ, సింగిల్‌విండో అధ్యక్షుడు పోచా వెంకటరెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావులు పాల్గొని కంటి అద్దాలను పంపిణీ చేశారు.



మిట్టపల్లెలో రోగులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

కంటి అద్దాలు ఉచితంగా ఇచ్చారు



ఏ ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా మా ఊరికే వచ్చి అన్ని మందులను అందిస్తుండడం ఎంతో సంతోషంగా ఉంది. వైద్య శిబిరంలో వివిధ రకాల విభాగాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను తక్షణమే ఇస్తున్నారు. నేను కొన్ని నెలలుగా ఊపిరి తిత్తులు, బీపీ, కంటి సమస్యలతో బాధపడుతున్నాను.నాకు వైద్యులు ఇక్కడే పరీక్షలు చేసి మాత్రలు, టానిక్, కంటి అద్దాలు ఉచితంగా ఇచ్చారు.

– చిన్న నాగళ్ల సంటెన్న, బోడెమ్మనూరు

భయం పోయింది



కొంత కాలంగా నాకు ఎడమవైపు గుండె సమీపంలో నొప్పిగా ఉండటంతో గుండెనొప్పి అని అందరు అనే వారు. పెద్దాసుపత్రికి పోయి చూపించుకునేంత ఆర్థిక స్థోమత లేక నొప్పిగా ఉన్నప్పుడు ఏదో ఒక మాత్ర వేసుకుని కాలం వెళ్లదీస్తుండేదాన్ని. గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యులు గుండెకు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. మాత్రలు, మందులు ఇచ్చారు. దీంతో గుండె నొప్పి అనే భయంతో పోయింది.

–నయోమి, మిట్టపల్లె

నంద్యాలకు రెఫర్ చేశారు



గత రెండు సంవత్సరాల క్రితం గుండె ఆపరేషన్ చేయించుకున్నా. ఈ మధ్య కాలంలో మళ్లీ కొంత నొప్పిగా ఉండటంతో పట్టణానికి పోలేక అలానే భరిస్తూ వస్తున్నా. గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చి చూపించుకోవాలని ఇంటి దగ్గరకు వచ్చి టోకెన్ ఇచ్చారు. దీంతో పాత రిపోర్ట్‌లు చూపించి ప్రస్తుతం ఉన్న సమస్యను వివరించడంతో కార్డియాలజిస్టు ఈసీజీ చేశారు. టుడీఈకో చేయించుకోవాలని నంద్యాల వైద్యశాలకు ఆరోగ్యశ్రీ రెఫరల్ కింద రెఫర్ చేశారు.

– నాగేశ్వరరావు, మిట్టపల్లె









మద్దూరులో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ అధికారులు, ఎర్రగుడిదిన్నెలో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం, బోడెమ్మనూరులో నాగమ్మకు కళ్లజోడు పెడుతున్న ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, మద్దూరులో కంటి పరీక్ష చేస్తున్న వైద్య సహాయకురాలు సౌజన్య

అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం

నంద్యాల(సిటీ): పట్టణంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నిసా అన్నారు. బుధవారం పట్టణంలోని 16వ వార్డు ఎస్బీఐ కాలనీలో కౌన్సిలర్ విజయభాస్కర్, 13, 14 వార్డు పద్మావతినగర్, సరస్వతినగర్‌లలో వార్డుల ఇన్‌చార్జ్‌లు సోమశేఖర్‌రెడ్డి, కాల్వ నాగరాజుల ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో ప్రతి ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. 16వ వార్డులో రూ. 35లక్షలతో, పద్మావతి నగర్, సరస్వతి నగర్ ప్రాంతాలలో రూ. 35 లక్షలతో సీసీ డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుంటే ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. అనంతరం వార్డులలో అభా(ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను) కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టిశ్రీధర్, పాంశావలి పాల్గొన్నారు.



ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా

ఆరోగ్య సురక్షను విజయవంతం చేద్దాం

దొర్నిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అందరి సహకారంతో విజయవంతం చేద్దామని ఎంపీడీఓ సుబ్బారెడ్డి, వైద్యాధికారి నాగేంద్ర అన్నారు. మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో గురువారం నిర్వహించే ఆరోగ్య సురక్ష క్యాంపునకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. క్యాంప్ ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సర్పంచ్ శివరామిరెడ్డి పాల్గొన్నారు.

నేడు డి.వనిపెంటలో జగనన్న ఆరోగ్య సురక్ష

చాగలమర్రి: మండలంలోని డి.వనిపెంట గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మహబూబ్‌దౌలా, గ్రామ సర్పంచ్ బాలీశ్వరరెడ్డి తెలిపారు. గ్రామంలోని సచివాలయ, రైతు భరోసా కేంద్రాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పంచాయతీ పరిధిలోని డి.కొత్తపల్లె, డి.వనిపెంట, చెంచుగూడెం, ఓజీ తండా గ్రామాలకు చెందిన ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలన్నారు.

శిరివెళ్ల: గ్రామ సచివాలయ పరిధిలోని మహదేవపురం, పచ్చర్ల ప్రజల ఇంటింటి సర్వే పూర్తియిందని గురువారం ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం బుధవారం తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శరవేగంగా అభివృద్ధి పనులు

- గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన పనులను పూర్తి చేస్తున్నాం
- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి

నంద్యాల(సిటీ): పట్టణంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిశోర్‌రెడ్డి అన్నారు. బుధవారం 6వ వార్డులో కౌన్సిలర్ పురంధర్ కుమార్ ఆధ్వర్యంలో రూ.35.5 లక్షలతో జరిగిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు, వైఎస్సార్‌సిపి నాయకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అన్ని ప్రాంతాల్లో వార్డు ప్రజల అవసరం మేరకు సీసీ రోడ్లు, డ్రైన్లు వేస్తున్నామన్నారు. 6వ వార్డులో రూ. 14లక్షలతో సీసీ రోడ్డు, డ్రైన్లు, రూ. 21లక్షలతో మంచి నీటి పైప్‌లైన్ పనులను పూర్తి చేసి, వార్డు ప్రజలకు నీటి కష్టాలను తొలగించామని చెప్పారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల అభ్యర్థన మేరకు ఈ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేశామన్నారు. పట్టణంలో టీడీపీ దుష్టశక్తులు అభివృద్ధికి అడ్డుగోడలా నిలిచి ప్రజలకు ఇబ్బందులు తెస్తున్నారన్నారు. రానున్న రోజులలో పట్టణం మరింత అందంగా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్‌మాబున్నిసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టిశ్రీధర్, పాంశావలి, కౌన్సిలర్ బషీద్ తదితరులు పాల్గొన్నారు.



6వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పారవి

సేవలోనే సంతృప్తి

మనిషి చేసే నిస్వార్థ సేవలోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందని ఎమ్మెల్యే శిల్పారవిచంద్ర కిశోర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంఎస్ నగర్‌లో శైలజా సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వసతి గృహాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసాతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. స్వచ్ఛందంగా చేసే సేవలకు ఎందరో అభాగ్యుల జీవితాలు మారిపోతాయన్నారు. పట్టణంలోని నిరాశ్రయులకు ఆశ్రయాన్ని కల్పించే శైలజా సర్వీస్ సొసైటీ వారు చేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వారికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వసతి గృహంలో ఉండే వారికి కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హతల ఆధారంగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శైలజా సర్వీస్ సొసైటీ నిర్వాహకురాలు రాణి, మెప్మా సీఎంఎం విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల పట్టణంలోని ఎస్సార్బీసీ, టీజీపీలో విధులు నిర్వర్తిస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు 8 నెలల నుంచి జీతాలు అందని విషయాన్ని వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ ఎస్టీ సెల్ నాయకుడు బిలావత్ శంకర్‌నాయక్, ఎస్టీపీఏ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు సురేష్‌లు ఎమ్మెల్యే దృష్టికి బుధవారం తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే శిల్పా రవి ముఖ్యమంత్రి ఫైనాన్స్ సెక్రటరీతో మాట్లాడి వారికి జీతాలు సత్వరమే చెల్లించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతాలు అందించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని బొకే ఇచ్చి అభినందించారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి, శర్మ, చిన్నన్న, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలు

నంద్యాల(సిటీ): అర్హత ఆధారంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డు దేవనగర్‌లో 151వ రోజు వార్డు కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ దిలీప్ కుమార్‌ల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై కలిసి మాట్లాడి గత ప్రభుత్వానికి ప్రస్తుత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఎలాంటి దళారీ వ్యవస్థ లేకుండా, లంచాలకు తావు లేకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలును అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళారెడ్డి, రెండవ క్లస్టర్ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే చర్యలు

బొమ్మలసత్రం: ఆటోలు, బైక్‌లు, ఇతర వాహనాలపై పరిమితికి మించి ప్రయాణాలు చేస్తే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల టౌన్ డీఎస్పీ మహేశ్వరరెడ్డి, మూడవ పట్టణ సీఐ నరసింహులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తున్న ఐదు ఆటోలను సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన ఆటోలను ఆర్టీఓకు అప్పగించడంతో పాటు నాలుగు ఆటోలకు రూ.29,200 జరిమానా విధించామన్నారు.

న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ

నంద్యాల(వ్యవసాయం): న్యాయవాదులు గురు, శుక్రవారం రెండు రోజుల పాటు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు గోళ్ల జయకృష్ణ, ప్రతాపరెడ్డి బుధవారం తెలిపారు. వారు మాట్లాడుతూ ఏపీ బార్ కౌన్సిల్ ఇటీవల విడుదల చేసిన సర్క్యులర్ కింద న్యాయవాదుల సంక్షేమ నిధి పేరుతో రూ.20ల స్టాంప్‌ను ప్రతి పిటిషన్‌కు వేయాలని ఇచ్చిన పిలుపును పునఃపరిశీలించాలని కోరారు. అదేవిధంగా సత్యసాయి జిల్లా పెనుగొండలో న్యాయవాదిపై జరిగిన హత్యాయత్నానికి నిరసనగా రెండు రోజుల పాటు కోర్టు విధులను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.

300 క్వింటాళ్ల శనగ విత్తనాల కేటాయింపు

రుద్రవరం: రబీ సీజన్ కింద రైతులు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం రుద్రవరం మండలనికి 300 క్వింటాళ్ల శనగ విత్తనాలను కేటాయించినట్లు ఏఓ శ్రీకృష్ణ బుధవారం తెలిపారు. శనగ విత్తనాలు క్వింటా ధర రూ.8,100లు కాగా అందులో 40 శాతం రాయితీగా రూ.3,240 పోను రైతు వాటాగా రూ. 4,860 చెల్లించాల్సి ఉంటుందన్నారు. శనగ విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఓ తెలిపారు.

కేసు నమోదు

దొర్నిపాడు: మండలంలోని క్రిష్టిపాడు గ్రామానికి చెందిన ఆశావర్కర్ విజయలక్ష్మిని ఓ వ్యక్తి దుర్భాషలాడటంతో పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. ఏఎస్ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పక్కీర్‌సా ఇష్టవచ్చినట్లు బూతులు తిడుతుండడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఆమె ఫిర్యారు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చెప్పారు.

'చలో అలంపూర్'ను విజయవంతం చేయండి

నంద్యాల(అర్బన్): ఎస్సీ వర్గీకరణ బిల్లు వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టాలనే డిమాండ్‌తో చేపట్టనున్న చలో అలంపూర్ కార్యక్రమానికి మాదిగలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బెనర్జీ మాదిగ పిలుపునిచ్చారు. ఎంఈఎఫ్, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ తదితర సంఘాల నాయకులు బుధవారం స్థానిక నిశాంతి భవన్ ఆవరణలో చలో అలంపూర్ గోడ పత్రికలను విడుదల చేశారు. నాయకులు ఓబులేసు, శివనారాయణ, రాజు, దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీ హోటల్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా రఘువీర్

నంద్యాల(వ్యవసాయం): శ్రీకాకుళంలో బుధవారం జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పట్టణానికి చెందిన శ్రీనిధి హోటల్ అధినేత రఘువీర్‌ను అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని హోటల్స్ అసోసియేషన్ సభ్యులు అయనను అభినందించారు.

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి

నంద్యాల(వ్యవసాయం): బీజేపీ పార్టీ కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షుడుగా తాడి రామకృష్ణారెడ్డిను ఎంపిక చేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. బుధవారం స్థానిక బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే కార్యకర్తలకు సుముచిత స్థానం ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగన్న, శివారెడ్డి, మండ్ల గంగాధర్ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకించండి

నంద్యాల(న్యూటౌన్): దేశ వ్యాప్తంగా అనేక చోట్ల మీడియా కార్యాలయాలపై సిబ్బంది ఇళ్లపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేసిన కేంద్ర బీజేపీ ప్రభుత్వ వైఖరిని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను ఎత్తి చూపుతూ రాస్తున్న మీడియా సంస్థల పై దాడులు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. సీపీఎం పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఇంటి పైన కూడా దాడి చేసి సోదా చేయడం నంద్యాల జిల్లా సీపీఎం కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

రాష్ట్ర స్థాయి చెస్‌పోటీలు

నంద్యాల(న్యూటౌన్): ఈ నెల 15న నంద్యాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం పర్యవేక్షణలో శ్రీరామకృష్ణా డిగ్రీ కళాశాల సమీపంలోని వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ రామకృష్ణారెడ్డి, కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి చెస్‌పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ వివిధ క్యాటగిరీల్లో బాల బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయిలో పాల్గొనే జట్లను ఎంపిక చేస్తామన్నారు. ఈ నెల 10వ తేదీ లోపు ఎంట్రీలు నమోదు చేసుకోవాలన్నారు. నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9010451585 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.



చెస్ పోటీల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆంధ్ర చెస్ సంఘం నాయకులు

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత



తువ్వపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రుద్రవరం: వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఫారెస్టు సెక్షన్ అధికారి రాణెమ్మ అన్నారు. వన్య ప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా బుధవారం వారు మండల పరిధిలోని తువ్వపల్లెలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడవులను, వన్య ప్రాణులను కాపాడుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. అడవి లేదా బయటకు వచ్చినప్పుడు వన్య ప్రాణులకు హాని తలపెట్టవద న్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయులు తిమ్మరాజు,ఎఫ్‌బీఓలు మాభుఖాన్, సురేంద్ర గౌడ్, నరసింహారెడ్డి ఉన్నారు.

చాగలమర్రి: వన్యప్రాణులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డి.వనిపెంట సెక్షన్ అధికారి పెద్దన్న అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించి, ర్యాలీ చేపట్టారు. హెచ్ఎం ఎం.వి. విజయలక్ష్మి, ఎఫ్‌బీఓలు జె. శుభాష్, మదన గోపాల్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.